ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం మంగళవారం 07-5-2024 సంపుటి :1 సంచిక :249 పేజీలు : 4 వెల : 5-00

## కలెక్టర్లను అనవసరంగా వేధించొద్దు




– ఇసుక అక్రమ మైనింగ్ కేసులో ఈడీకి సుప్రీంకోర్టు స్పష్టీకరణ

## బీజేపీ, బీఆఎస్ రాష్ట్రానికి చేసిందేమీ లేదు

- బోనకల్ రోడ్ షోలో మంత్రి పొంగులేటి
-దేశ సంపద ప్రజలకు చెందాలనేదే రాహుల్ నినాదం: భట్టి
-ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి కోటేష్ యాదవ్




## చంద్రబాబు మోసపూరిత మాటలకు

# ఓట్లు వేయకండి

మీ బిడ్డను ఆశీర్వదించండి

సంక్షేమం అభివృద్ధి విశ్వస నీయతకే ఓట్లు వేయండి

రేపల్లె సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓటర్లకు పిలుపు

సిద్ధం ఎన్నికల సభకు రేపల్లెలో పోటెత్తిన జనం





బాపట్ల జిల్లా రేపల్లె
ఆంధ్రప్రగతి, మే 6
రాష్ట్రాన్ని 14 సంవత్సరాలు పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మోసపూరిత వాగ్దానాలను నమ్మి ఓట్లు వేయకండి అని విశ్వసనీయత సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనకు ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సిద్ధం సభ స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగింది ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పరిపాలనలో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి చేయటంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు వైసీపీ పాలనలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు వచ్చే ఐడియాలలో వైసీపీ ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేస్తామని ఇందులో ప్రతి రైతు కుటుంబానికి నేరుగా 80 వేల

- మిగతా 2లో పేజీలో

## ఉరుములు, మెరుపులతో

### ఈ జిల్లాల్లో వర్షాలు..

హైదరాబాద్,ఆంధ్రప్రగతి, తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. సోమవారం నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, వికారాబాద్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.



## కవితను అందుకే అరెస్ట్ చేశారు

### మోడీ, రేవంత్ సర్కారుపై కేసీఆర్ తీవ్ర విమర్శలు

నిజామాబాద్: ఆంధ్రప్రగతి, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శలు ఎక్కుపెట్టారు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నిజా మాబాద్‌లో బస్సు యాత్ర నిర్వహించారు. ఇందూరు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. కేంద్రంలోని మోడీ పాలన వల్ల తెలంగాణకు ఏమైనా మేలు జరిగిందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ పదేళ్ల కాలంలో మోడీ 150 నినాదాలు చెప్పారని, మోడీ ఇచ్చిన నినాదాల్లో ఒక్కటైనా నిజమైందా? అని



నిలదీశారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని మోడీ అంటే.. దేశం సత్యనాశ్ అయ్యిందని ఆరోపించారు. మోడీ అచ్చే దిన్ అంటే, రైతులు చచ్చేదిన్ వచ్చిందని విమర్శించారు. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కర్ణాటకలో ఎన్నికలు జరిగే నియోజకవర్గాలు ఇవే: రంగంలో స్టార్ హీరో భార్య, బొమ్మైకర్ణాటకలో ఎన్నికలు జరిగే నియోజకవర్గాలు

## మోదీజీ.. ఇది కుటుంబ పాలనా కాదా?..

**ఓటమిని అంగీకరించిన కాంగ్రెస్**




- దేశంలో ఎన్డీయే కూటమిదే విజయం

-రాజమండ్రి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

# వారికి రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారు

(మొదటి పేజీ (తరువాయి)

వారికి ఎలాంటి చెల్లింపులూ ఉండవన్నారు. వారి ఈ శ్రమను గుర్తించి నెలకు రూ.8,500 చొప్పున ఖాతాల్లో టకాటక్ పడేలా ప్రత్యేక పథకాన్ని రూపొందించినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో
ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రతి నిరుపేద మహిళకు నెలకు రూ.2,500 చొప్పున చెల్లింపు హామీని త్వరలోనే అమలు చేస్తామని చెప్పారు. ఆ మేరకు తెలంగాణలోని ప్రతి పేద కుటుంబానికి చెందిన మహిళకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.30వేలు, కేంద్రం నుంచి రూ.లక్ష కలిపి రూ. 1.30 లక్షలు ఖాతాలో పడతాయని వివరించారు.లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో, గద్వాల జిల్లా అలంపూర్‌లో జరిగిన జనజాతర సభల్లో రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ లోక్‌సభ ఎన్నికలు విభిన్న సిద్ధాంతాలున్న రెండు సమూహాల మధ్య జరుగుతున్న యుద్ధం అని.. ఓవైపు రాజ్యాంగాన్ని రక్షించేందుకు 'ఇండియా' కూటమి, ఇంకోవైపు రాజ్యాంగాన్ని మార్చే ప్రణాళికలో ఉన్న ఎన్డీయే కూటమి నిలబడ్డాయని పేర్కొన్నారు. "దేశంలోని పేదలు, దళితులు, ఆదివాసీలు, బలహీనవర్గాల కోసం అంబేద్కర్, మహాత్మా గా?ంధీ, నెహ్రూ రూపొందించిన రాజ్యాంగాన్ని బీజేపీ నలిపివేయాలని చూస్తోంది. ఆర్ఎసఎసతో కలిసి రిజర్వేషన్లను రద్దు చేసేందుకు కుట్ర పన్నుతోంది" అని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అగ్నిపథ్' పథకం రిజర్వేషన్ల రద్దు అమల్లో భాగమేనని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామంటూ బీజేపీ నేతలు సూటిగానే ప్రజలకు చెబుతున్నారని.. రిజర్వేషన్లు తీసేయాలని బీజేపీలోని పెద్ద పెద్ద నాయకులు, సంఘ్ ముఖ్య నాయకుడు తరచూ మాట్లాడుతున్నారని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. రైతుల రుణాలను ఎన్నడూ మాఫీ చేయని మోదీ ప్రభుత్వం.. అదానీ, అంబానీ కుటుంబాలకు చెందిన రూ.16 లక్షల కోట్ల రుణాన్ని మాఫీ చేసిందని, ఈ మొత్తం.. ఉపాధి హామీ పథకాన్ని 24 ఏళ్ల పాటు అమలు చేయడానికి అయ్యే నిధులతో సమానం అని అన్నారు.
జాతీయ జనగణన తేల్చాక ఇక క్రాంతికారీ రాజకీయాలే దేశ జనాభాలో వెనుకబడిన వర్గాలు 50%, దళితులు, మైనారిటీలు 15% చొప్పున, ఆదివాసీలు 8%, అగ్రకుల పేదలు ఐదు నుంచి ఆరు శాతం మేరకు ఉన్నారని.. మొత్తంగా 90 శాతానికి పైగా ఉన్న ఈ వర్గాల వారు దేశంలో పేరున్న ఏ సంస్థల్లోనూ కనిపించరని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వాన్ని నడిపిస్తున్న 90 మంది బ్యూరోక్రాట్లలో ఓబీసీలు, దళితులు ముగ్గురు చొప్పున, ఆదివాసీల నుంచి ఒకరు మాత్రమే ఉన్నారని.. పైగా వారికి ఇచ్చినవీ చిన్న చిన్న మంత్రిత్వ శాఖల్లోని పోస్టులేనని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే జన గణన, ఆర్థిక సర్వే చేస్తామని.. ప్రతి సంస్థనూ సర్వే చేస్తామని, ఫలితంగా 90 శాతానికి పైగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రకుల పేదల వద్ద ఉన్న సంప ద ఎంత? కొద్ది మంది ధనవంతుల చేతుల్లో ఉన్న సంపద ఎంత? అన్నది తెలిపోతుందన్నారు. జన గణన, ఆర్థిక సర్వే తర్వాత దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుందని, క్రాంతికారీ రాజకీయాలు నడుస్తాయని చెప్పారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు, అగ్రకుల పేదలు 90 శాతానికి పైగా ఉన్నప్పుడు రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదన్న నిబంధన అర్థరహితమన్నారు. రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేసి 50శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుతామని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై పరిమితిని ఎత్తివేస్తామంటూ ప్రధాని మోదీ ఇంతవరకు ఎక్కడా చెప్పలేదని, రిజర్వేషన్ల అమలుకు ఆయన వ్యతిరేకమని విమర్శించారు.

**నిరుద్యోగుల కోసం ప్రత్యేక పథకం**

తాము అధికారంలోకి వస్తే దేశ వ్యాప్తంగా ఉన్న డిగ్రీ, డిప్లొమా చేసిన నిరుద్యోగుల కోసం 'పెహలీ నౌకరీ పక్కా' (మొదటి ఉద్యోగం గ్యారెంటీ) పేరుతో సరికొత్త పథకం తీసుకొస్తామని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ పథకం కింద ప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు, ప్రభుత్వాస్పత్రులు, విద్యాసంస్థలు, యూనివర్శిటీల్లో నిరుద్యోగులకు అప్రెంటిషిప్ కింద ఏడాది పాటు 'మొదటి ఉద్యోగం' దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు వారి కి ఏడాది పాటు నెలకు రూ. 8,500 చొప్పున రూ.లక్ష మొత్తం వారి బ్యాంకుఅకౌంట్లలో పడుతుందని చెప్పారు. అప్రెంటిసషిప్ కాలంలో ఆయా చోట్ల మంచిగా పని చేస్తే ఉద్యోగం పర్మినెంట్ కూడా అవుతుందని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తాము అధికారంలోకి రాగానే అన్నింటినీ భర్తీచే స్తామని చెప్పారు. ఇండియా కూటమి అధికారంలోకొచ్చాక ఆదివాసీల హక్కులకు రక్షణ కల్పిస్తాయని హామీ ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణలోని ఆదివాసీలు, దళితులకు వారి భూముల పరంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద ప్రస్తుతం రోజుకు ఇస్తున్న రూ.250ని రూ.400కు పెంచుతామని ప్రకటించారు.. ఆశా, అంగన్ వాడీల ఆమ్దానీని రెట్టింపు చేస్తామని చెప్పారు.

## ఆరు గ్యారెంటీలపై నిర్మల్ సభలో పచ్చి అబద్ధాలు

సిద్దిపేట, మే 5 రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నామంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్మల్ సభలో పట్టపగలే పచ్చి అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్యారెంటీల అమలుపై తప్పుదోవ పట్టిచ్చినందుకు రాహుల్‌గాంధీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తరువాతే ఓట్లు అడగాలని సూచించారు. ఆదివారం ఆయన సిద్దిపేటలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'హామీల అమలుపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అబద్ధం ఆడింది కాకుండా, రాహుల్‌గాంధీతో కూడా అబద్ధాలు అడిస్తున్నారు. ఇది చాలా తీవ్రమై న విషయం. నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. ఏ హామీలు అమలు చేశారో..? ఏ హామీలు అమలు చేయలేదో..? శ్వేతపత్రం విడుదలచేయాలి' అని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అయితే, రాహుల్‌గాంధీ అంతకంటే అబద్ధాల కోరు అని రుజువైందని చెప్పారు. ఆయన రాహుల్‌గాంధీ కాదు- రాంగ్‌గాంధీ అని నిరుపించుకున్నారని ఎద్దేవా చేశారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తున్నామని, ఏడాదికి రూ.30 వేలు మహిళల అకౌంట్‌లో వేస్తున్నామని రాహుల్‌గాంధీ అబద్ధం ఆడారు.

## జగన్ అవినీతి వల్లే పోలవరం జాప్యం!

అనంతపురం, మే 5 : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యానికి జగన్మోహన్ రెడ్డి అవినీతే కారణమని కేంద్ర హెూంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్‌షా పేర్కొన్నారు. అవినీతి, అరాచకాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకే టీడీపీ, జనసేనతో బీజేపీ కూటమిగా ఏర్పడిందని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు... కేంద్రంలో మోదీ సర్కార్ వస్తే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన 'ప్రజాగళం' బహిరంగ సభలో టీడీపీ అధినేత చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. జగన్ పాలనపై అమిత్‌షా మండిపడ్డారు. ఆయన ప్రసంగాన్ని ధర్మవరం బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ తెలుగులోకి అనువదించారు. ముఖ్యాంశాలు అమిత్‌షా మాటల్లోనే...

జగన్‌ను దించేందుకే కూటమి

ఏపీలో గూండాగిరి, నేరస్థుల అరాచకాలను అరికట్టేందుకు, జగన్ అవినీతి ప్రభుత్వాన్ని దించేందుకే కూటమిగా ఏర్పడ్డాం. రాష్ట్రంలో అవినీతిని పూర్తిగా అంతం చేసేందుకు, ల్యాండ్ మాఫియాను అరికట్టేందుకు, ఏపీ రాజధానిగా అమరావతిని పునర్నిర్మించేందుకు, తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడేందుకు, ఉన్నతమైన తెలుగు భాషను పరిరక్షించేందుకే కూటమిగా ఏర్పడ్డాం. జగన్ సర్కారు ఇంగ్లిషు మీడియం పేరుతో తెలుగును అంతం చేయాలని చూస్తోంది. జగన్ రెడ్డీ.. చెవులు పెద్దవిగా చేసుకొని విను. బీజేపీ ఉన్నంత వరకు తెలుగు భాషను ఎవరూ అంతం చేయలేరు!

## అసాధారణంగా పెరిగిన జీవన వ్యయం

**పీజీ విద్యకు పెరిగిన ఫీజు... దిగజారిన ప్రమాణాలు: షర్మిల**



అమరావతి, మే 5: 'సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏలుబడిలో ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగి ఆంధ్రప్రదేశ్‌లో జనజీవనం అతలాకుతలం అయింది .ప్రపంచ మార్కెట్, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ధరలు పెరిగిన సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కొంత పౌరులను ఆదుకునే చర్యలు చేపట్టకపోగా మరింత అదనపు భారం మోపింది' అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వంతంగా రాష్ట్ర ప్రభుత్వం పన్నులు, చార్జీలు పెంచడం మూలిగే నక్కపై తాటిపండు పడిందన్న చందంగా ప్రజలను మరింత కుంగదీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు వైసీపీ సర్కారు చిత్తశుద్ధితో ప్రయత్నించలేదని ఆరోపించారు. ధరలు, చార్జీలు అసాధారణ పెరుగుదలతో బ్రతుకు దుర్భరమైన పౌరుల పక్షాన తాము లేవనెత్తిన న్యాయ నవ సందేహాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈమేరకు ఆమె బహిరంగ లేఖను విడుదల చేశారు. ఆ లేఖలో... '1) రాష్ట్రంలో సగటు మనిషి జీవన వ్యయం అసాధారణంగా పెరిగింది. ధరల పెరుగుదలతో పడిన ఈ ఆర్థిక భారం తగ్గించే ఏ ఉపశమన చర్యా ఐదేళ్లలో ఎందుకు తీసుకోలేదు? 2) 'కొనబోతే కొరివి అమ్మబోతే అడవి' అన్న చందంగా రెండు విధాలుగా నష్టపోతున్న రైతులు, వినియోగదారులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందే ప్రకటించినట్లుగా రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఎందుకు ఏర్పాటు చేయలేదు? 3) అయిదేళ్లలో విద్యుత్తు చార్జీలు ప్రత్యక్షంగా పరోక్షంగా పది మార్లు పెంచడంతో రూ.1,300 కోట్ల అదనపు భారం గృహ విద్యుత్తు వినియోగదారులపై పడింది.

## ముస్లిం రిజర్వేషన్లు తొలగించి వారికి ఇస్తాం

ఆసిఫాబాద్/నిజామాబాద్/హైదరాబాద్ సిటీ, మే 5 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఏటీఎంలా ఉపయోగపడుతోందని కేంద్ర హెూం మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ఆరోపించారు. ఇక్కడ ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట రూ.కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తున్నారన్నారు. ఆర్ఆర్ అంటే రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ట్యాక్స్ అని.. కాంగ్రెస్ పాలన అంటేనే ఇలా ఉంటుందని విమర్శించారు. ఎండలు పెరగ్గానే రాహుల్ బాబా థాయ్‌లాండ్, బ్యాంకాక్ విహారయాత్రలకు వెళ్లిపోతారని చెప్పారు. రాహుల్ బాబా లేనిపోని ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అంటేనే ముస్లింలను పెంచి పోషించడమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను తొలగించి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు అదనంగా వాటిని వర్తింపజేస్తామని ప్రకటించారు. మూడోసారి మోదీ వస్తే రిజర్వేషన్లు తీసేస్తారని కాంగ్రెస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. అవి తప్పుడు ప్రచారాలని, ఈ పదేళ్లలో రిజర్వేషన్లు ఏమైనా తీసేశారా!? అని ప్రశ్నించారు. ఇండియా కూటమికి అసలు నాయకత్వమే లేదని, కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల కోట్ల మేర అవినీతి జరిగిందని ఆరోపించారు. అవినీతి కాంగ్రెస్ కావాలా? సీఎంగా, పీఎంగా 23 ఏళ్లు పాలించినా.. ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని మోదీ కావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని పెంచి పోషించిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో ఉగ్రవాదాన్ని, తీవ్రవాదాన్ని, నక్సలిజాన్ని పూర్తిగా అణచివేశామని వెల్లడించారు. ఆదివారం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో, నిజామాబాద్‌లోని గిరిరాజ్ కళాశాలలో, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన



బహిరంగ సభల్లో అమిత్ షా ప్రసంగించారు. సికింద్రాబాద్ సభలో 'పెద్దమ్మ తల్లి'కి నమస్కారాలు చేస్తూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. కరోనా సమయంలో ప్రజలందరికీ ఉచితంగా టీకాలు అందజేస్తే.. రాహుల్‌బాబా వ్యాక్సిన్లపైనా దుష్ప్రచారం చేశాడని, చివరికి ఆయన, సోదరి కలిసి చీకట్లో టీకాలు వేయించుకున్నారని చెప్పారు.

## అప్పుల్లో మునిగాం... ఈసారి అభివృద్ధికి ఓటేద్దాం

(మొదటి పేజీ (తరువాయి)

పార్టీల గెలుపోటములు తమకు ముఖ్యం కాదని, రాజధాని అమరావతి గెలవాలన్నదే తమ ఉద్దేశమని చెబుతున్నారు. రాజధాని రైతు కుటుంబాలకు చెందిన మహిళలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ అమరావతిని గెలిపించి, తమను బతికించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు.మహిళా రైతులు పెద్దసంఖ్యలో వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రచారం చేస్తున్నారు. ఠారెత్తిస్తున్న ఎండలకు అభ్యర్థులు సైతం భయపడిపోయి ఉదయం, సాయంత్రం మాత్రమే ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.కానీ వీరు మాత్రం మండుటెండను సైతం లెక్కచేయకుండా నియోజకవర్గాల్లో తిరుగుతూ తమకు న్యాయం చేయండని ప్రజలను బతిమాలుకుంటున్నారు.అమరావతి రైతులు గత 15 రోజులుగా తాడికొండ, మంగళగిరి, వేమూరు, పత్తిపాడు, గన్నవరం, గుడివాడ, అద్దంకి, ఉండి, భీమవరం, విజయవాడ తూర్పు నియోజకవర్గాల్లో పర్యటించి ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు. మొత్తం 300 మంది రైతులు రెండు బృందాలుగా విడిపోయి రెండేసి నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు.ఈ బృందాల్లో అత్యధిక శాతం మంది మహిళా రైతులే ఉండటం విశేషం. ఈ ప్రచార పర్యటనలు ఇంకా కొనసాగుతున్నాయి. రైతు బృందాలు తమ ప్రచారంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సజ్జల భార్గవ్‌కు నోటీసులు



అమరావతి, మే 5: రాష్ట్రంలోని వృద్ధులకు ఇంటింటికీ పింఛన్లు అందకపోవడానికి టీడీపీ అధినేత చంద్రబాబు కారణమంటూ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టిస్తున్న వైసీపీ సోషల్ మీడియా విభాగం హెడ్ సజ్జల భార్గవ రెడ్డికి ఎన్నికల సంఘం(ఈసీ) నోటీసులు ఇచ్చింది. ఆయనపై సీఐడీ విచారణకు ఆదేశించింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఇచ్చిన ఫిర్యాదుపై స్పందించిన ఈసీ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై టీడీపీ నేతలు ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ఫేక్ ప్రచారం చేస్తున్నారంటూ విజయవాడ సెంట్రల్ వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ ఇచ్చిన ఫిర్యాదుపైనా సీఐడీ విచారణకు ఆదేశించింది. ఈసీ ఆదేశాలతో కేసు నమోదు చేసిన సీఐడీ అధికారులు ప్రతిపక్ష నేత చంద్రబాబు ఏ-1, ఆయన కుమారుడు నారా లోకేశ్ ఏ-2గా మొత్తం పది మందిని కేసులో చేర్చారు. వీరిని సోమవారం జరిగే విచారణకు రావాలంటూ టీడీపీ కార్యాలయంలో నోటీసులు అందజేశారు.

## ఇది టెర్రరిస్టు ప్రభుత్వం

హెలిప్యాడ్ ధ్వంసం ఉగ్ర చర్య: పవన్
ఓటమి భయంతోనే వైసీపీ దాడులు
పేరుకే జగన్ క్లాస్ వార్..
చేసేదంతా గుత్తాధిపత్యమే
ల్యాండ్ గ్రాబింగ్ యాక్టుతో గాల్లో దీపంలా ప్రజల భూములు
ప్రభుత్వ ఆస్తులనే తాకట్టు పెట్టిన వ్యక్తి.. మన భూముల జోలికి రాడంటే నమ్మాలా?
మన ప్రభుత్వం రాగానే ఆ చట్టం రద్దు పొన్నూరు, తుని సభల్లో పవన్ స్పష్టీకరణ



గుంటూరు/తుని, మే 5 రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం నడుస్తోందని, ఇది టెర్రరిస్టు సర్కారు అని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విరుచుకుపడ్డారు. గుంటూరు జిల్లా పొన్నూరులో హెలిప్యాడ్ తవ్వేసిన విషయం ఎవరూ చూడకపోయి ఉంటే ఎంతటి ప్రమాదం జరిగేదో ఎవరూ ఊహించలేరని అన్నారు. దుర్మార్గాలకు తెగించిన వైసీపీని ఇంటికి పంపించాలని పిలుపిచ్చారు. ఆదివారం పొన్నూరు, కాకినాడ జిల్లా తునిల్లో జరిగిన భారీ బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. 'నేను వస్తున్నానని హెలిప్యాడ్ తవ్వేశారు. అది ఉగ్రవాద చర్య! ఆ చర్యలకు పాల్పడిన మీపైన ఉగ్రవాద కేసులు పెడతాం. ఒక్కొక్కరినీ మక్కెలిరగదీసి కూర్చోపెడతాం. పిచ్చిపిచ్చి వేషాలేస్తే జాగ్రత్త' అని వైసీపీ నేతలను హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం మారుతుందని.. వచ్చేది టీడీపీ కూటమి ప్రభుత్వమేనని.. అయితే ఎన్ని సీట్ల ఆధిక్యం, మెజారిటీ ఎంతన్నదే తేలాల్సి ఉందని చెప్పారు. ఎన్నికల్లో ఓడిపోతున్నామనే భయంతోనే కూటమి అభ్యర్థులపై వైసీపీ దాడులు చేస్తోందని మండిపడ్డారు. ఈ దాడులు కూటమి ప్రభుత్వం రాబోతోందనడానికి సంకేతాలన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 06:
సార్వత్రిక పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్ది నంద్యాలలో రాజకీయ సమీకరణాలు రోజురోజుకు మారుతున్నాయి. భారీ మెజార్టీ పై వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల్లో ధీమా వ్యక్తం అవుతుండగా, టిడిపి డీలా పడిపోతుంది. ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ అభ్యర్థి దూసుకెళ్తున్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని మూడు వార్డులో వార్డు కౌన్సిలర్లు సమ్మద్, ఆధ్వర్యంలో నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాషా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, ఏపీ స్టేట్ మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్బాషా, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ నౌమన్, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా ,విస్తృత ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పూలమాలతో హారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధి, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరిస్తూ సంబంధిత ఎన్నికల ప్రచార కరపత్రాలను ప్రజలకు అందజేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ సందర్భంగా శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ ఫలాల లబ్ధి, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్ఆర్ పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజలు కూటమి విధానాల నచ్చక టిడిపి, జనసేన నుండి వైసీపీకి వలసల జాతర రోజురోజు అధికమవుతుందని, ఈ పరిణామాలు తమకు నూతన ఉత్సాహాన్ని నింపుతుంటే...టిడిపి నాయకుల వెన్నులో వణుకు, ఆందోళన మొదలైందన్నారు. వైఎస్ఆర్సిపి అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తున్నామని, ప్రజలకు చేసిన మంచి పనులను వివరిస్తూ మరోసారి వైఎస్ఆర్సిపిని గెలిపించాలని కోరడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు , సరికొత్త పరిపాలన విధానాన్ని తీసుకువచ్చి ప్రజల వద్దకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వ పాలనను జగనన్న సరళతరం చేశారని ఇది ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అలాగే అనేక సంస్కరణలు, విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చారని, కేవలం ఐదు సంవత్సరాల అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి సాధించిన విజయమన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను, సచివాలయ, వార్డు వాలంటీర్ల ద్వారా అందించామని, గ్రామ గ్రామాన, పట్టణంలో ప్రతి వార్డులో ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. 2019 వ సంవత్సరం అధికారం చేపట్టిన నాటి నుండి ఐదు సంవత్సరాలు ప్రజలతో ప్రజల్లోనే ఉన్నామని, ప్రజల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని మేమున్నామంటూ పరిష్కరించే బాధ్యతను తీసుకున్నామన్నారు. కులం మతం చూడకుండా సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని మంచి చేసిన ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించే బాధ్యతను ప్రతి ఒక్క ఓటరు తీసుకోవాలని కోరారు. స్వయం సమృద్ధి సాధించే లక్ష్యంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో విడుదల చేసిన మేనిఫెస్టోను తూ.చా తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.




ఉద్యోగులంతా జగన్మోహన్ రెడ్డి వైపే...
ప్రభుత్వ ఉద్యోగులంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైపే ఉన్నారని, సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ఉద్యోగులు ఎన్నడు అవమాన పడలేదన్నారు. చంద్రబాబు పాలనలో ఉద్యోగస్తులు మానసిక వేదనకు గురి అయ్యారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఒకటవ తేదీ నుండి పదవ తేదీ లోపు ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా ఏడాదికి 1.50 లక్షల కోట్ల వరకు సంక్షేమ పథకాలకు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగులకు జీతాలు సకాలంలో వస్తాయా లేదా అని ఉద్యోగస్తులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు . సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేసి రాష్ట్రాన్ని శ్రీలంకగా మార్చారని చెప్పిన ప్రతిపక్షాలు.. నేడు చంద్రబాబు ఇచ్చిన హామీలతో రాష్ట్రం ఇంకేమవుతుందని ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చాంద్ భాయ్, గన్ని కరీం, ఒకటవ తన అధ్యక్షుడు పడగండ్ల సుబ్రహ్మణ్యం, జే సి ఎస్ కన్వీనర్ సలాం ముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్ఆర్సిపిని గెలిపించండి.

**– నాగినిరవి సింగారెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 06:
రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే, సంక్షేమ పథకాలు అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి అన్నారు. సోమవారం నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వైఎస్ఆర్ నగర్ లో వార్డు కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జ్ టీవీ రమణ ఆధ్వర్యంలో నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి లను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించి, చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. దాదాపు ప్రతి కుటుంబంలో లబ్ధి చేకూరిందని, మంచి జరిగితేనే ఓటేయాలని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరుతున్నారని, ఈ విషయాన్ని గుర్తించి ప్రతి లబ్ధిదారుడు వైఎస్ఆర్సిపికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్సిపి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత కేవలం మూడు సంవత్సరాల కాలంలో ఎంతో అభివృద్ధిని చేశారని తెలిపారు. ప్రధానంగా వైఎస్ఆర్ నగర్ 38వ వార్డు పై ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలను ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించారని, మరింత అభివృద్ధి చేపట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేశారని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే అభివృద్ధి మరింత



ముందుకు వెళ్లాలంటే ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని, వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డి లను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,సోమ శేఖర్ ,శివకృష్ణ, సాయి, నరసింహ రావు, అంకాలయ్య, తిరుపతి, జాకీర్,సుబ్బయ్య, పాల్గొన్నారు.

# ప్రజలను నమ్మకద్రోహం చేయడంలో బాబుకుబాబే సాటి. –శిల్ప రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 06:
రాష్ట్ర ప్రజలను నమ్మకద్రోహం చేయడంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయనే సాటి అని నంద్యాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి విమర్శించారు. సోమవారం నంద్యాల ఓల్డ్ టౌన్ లోని నాలుగో వార్డులో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డా. నౌమన్, మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో చేసిన సంక్షేమ అభివృద్ధి, నంద్యాలలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... గత 14 సంవత్సరాలలో అధికారం చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా నమ్మకద్రోహం చేశారని, ఆయనకు ఆయనే సాటి అని.. మరొకరు సాటి లేరన్నారు. మరోసారి 2024 ఎన్నికల్లో సాధ్యం కానీ వాగ్దానాలతో మేనిఫెస్టోను



రూపొందించి ప్రజలను మరోసారి మోసం చేసేందుకు నమ్మకద్రోహం చేసేందుకు వస్తున్నాడని, ప్రజలను టిడిపి నాయకులు మాటలతో బురిడీ కొట్టించేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కోరారు. గతంలో ఏ ఒక్క హామీ నెరవేర్చని బాబు నేడు హామీలను నెరవేరుస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ప్రజల్లో విశ్వాసం, నమ్మకం ఉందని చెప్పిన హామీలనే కాక చెప్పని హామీలను అనేకం నెరవేర్చారని తెలిపారు. అదేవిధంగా గతంలో అమలు చేసిన పథకాలకు మరింత ఎక్కువ పథకాలను ప్లస్ చేస్తూ మీ ముందుకు వస్తున్నామని, ఖచ్చితంగా చెప్పిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తామని హామీ ఇస్తున్నామన్నారు. నంద్యాలలో ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదు సంవత్సరాలలో కేవలం మూడు సంవత్సరాల్లో మాత్రమే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించానని చెప్పారు. ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో మీకు జరిగిందని అనిపిస్తే మాత్రమే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎందుకంటే ఇంత ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి తాము చేసిన అభివృద్ధి,సంక్షేమం, సేవా కార్యక్రమాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి మద్దతు పలుకుతూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేస్తామని తెలియజేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో సీఎంగా జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టడం తథ్యమని అన్నారు. నంద్యాలలో వైఎస్ఆర్సిపి జెండానురవేస్తామని, భారీ మెజారిటీతో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, హుమయున్, సలాం, అక్బర్, టిపు అక్బర్, రసూల్, మాలిక్,వలి, హుస్సేన్ రెడ్డి, రామయ్య, సిద్ధం మహేష్, సుహేల్ , సుమ శ్రీ రవి, కుమార్, త్రి వీధి సురేష్ ,పాల్గొన్నారు.

## వైసీపీని ఓడిద్దాం..అమరావతిని నిర్మిద్దాం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 06:వైసీపీని ఓడిద్దాం.. అమరావతిని నిర్మిద్దామని, దళిత బహుజన హక్కులను రక్షిద్దామని దళిత బహుజన ఫ్రంట్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో
దళిత బహుజన్ ఫ్రంట్ జాతీయ ప్రధాన కార్యదర్శి మేళం భాగ్యరావు మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి పాలనలో దళితులకు చెందిన 27 పథకాలను రద్దుచేసి దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. దళితులపై హత్యలు, హత్యాచారాలు, అక్రమ కేసులు పెడుతున్న వైఎస్ఆర్సిపి నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వీరి మూర?త్వానికి నిదర్శనమన్నారు. జగన్ పార్టీ కి వ్యతిరేకంగా బహుజనులు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నవరత్నాలు అనేవి అసలు పథకాలు కానే కాదని అవి కేవలము పంపిణీ కార్యక్రమాలు మాత్రమేనని, దళితులకు గతంలో ఉన్న పథకాలను రద్దుచేసి జగన్ మోసం చేశాడని ఆయన వివరించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్ళించి నవరత్నాలకు వాడటం చట్ట వ్యతిరేకమైన చర్యలుగా తెలిపారు. డాక్టర్ సుధాకర్ హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు చేసిన దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య చేసి డోర్ డెలివరి చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో కడప రెడ్డన్న, చిరువేళ్ళ సంధ్యారాణి, మధు, ఎనుముల రాజకుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తొలగింపు.

–జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 06:
శ్రీశైలం నియోజకవర్గం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో ఏప్రిల్ 29వ తేదీ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించని కారణంగా ఫీల్డ్ అసిస్టెంట్ టి. సుభాష్ ను విధుల నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలం అసెంబ్లీ ఎన్నికల బరిలో వున్న శిల్పా చక్రపాణి రెడ్డి ఎన్నికల ప్రచార కారణంగా గత నెల 29వ తేదీన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి హామీ పనులు నిలుపుదల చేసి ప్రజల జీవనోపాధికి ఆటంకం కలిగించిన నేపథ్యంలో అతనిని విధుల నుండి తొలగిస్తున్నామన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులెవ్వరూ ఏ రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషనర్ ఆదేశాలు వున్న నేపథ్యంలో ఉపాధి హామీ కింద పనులు కల్పించలేదని పలువురు ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఈ విషయంపై ఫీల్డ్ అసిస్టెంట్ కు ఎంపీడీఓతో షోకాజ్ నోటీస్ జారీ చేయించి... అతని సంజాయిషీ సంతృప్తిగా లేనందున ఏపీడిఓతో విచారణ జరిపించగా మస్టర్ లో ఆ రోజు ఉపాధి హామీ పనులు కల్పించలేదని వెల్లడైన నేపథ్యంలో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ ను విధుల నుండి తొలగిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్టంలో పేదరికం పోవాలంటే.... జగనన్న రావాలి. –శిల్పా రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే06:రాష్ట్రంలో పేదరికం పోవాలంటే సీఎంగా జగనన్న మరోసారి రావాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సోదరి శిల్పారెడ్డి ఆకాంక్షిం చారు. సోమవారం పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ వాసగిరి విజయభాస్కర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి నంద్యాలలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను అందజేశారు. ప్రచారంలో ప్రజలు హారతులతో ఘన స్వాగతం పలికారు.శిల్పా రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేద ప్రజలకు మంచి జరగాలన్న పేదరికం పోవాలన్న మరోసారి సీఎంగా జగనన్న రావాలని, అందుకు ప్రతి ఒక్కరు వైఎస్ఆర్సిపి కి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.
సచివాలయం నుండి వాలంటీర్లు మళ్లీ మన ఇళ్లకు రావాలన్నా.. పేదల పిల్లలకు మంచి చదువులు అందాలన్నా.. నాణ్యమైన వైద్యం అందాలన్నా. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం బాగుపడాలన్నా.. మళ్లీ జగనన్న రావాలని కోరారు. ఈనెల 13వ తేదీ జరగనున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింతల శ్రీనివాసులు, ఏ చంద్రశేఖర్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ రమేష్, ప్రదీపు రాఘవ రామచంద్రారెడ్డి షరీఫ్ ,సుబ్బరాయుడు ,అనిల్ కుమార్, వి సువర్ణ శ్రీదేవి, అడ్వకేట్ సుబ్బరాయుడు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పెద్ద కొట్టాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.

-తెలుగుదేశం పార్టీ హయాంలోనే పెద్ద కొట్టాల అభివృద్ధి చెందింది.
-పెద్దకోటల ఎన్నికల ప్రజాగళం ప్రచారసభలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 06:
నంద్యాల మండలం పెద్దకోటల గ్రామంలో కొప్పుల శివ నాగిరెడ్డి , ప్రేమ్ నాథ్ రెడ్డి , కుమార్ రెడ్డి , శంకర్ రెడ్డి , సర్పంచ్ వెంకట రాముడు , రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులను నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. 2014 లో రాష్ట్ర విభజన తర్వాత కట్టుబట్టలతో మనల్ని బయటకి గెంటేసారని కుర్చీ ఎక్కడుందో, టేబుల్ ఎక్కడుందో వెదుక్కోవడానికే 6 నెలలు పట్టింది. చంద్రబాబు అనుభవంతో పరిస్థితులను చక్కది ద్దారని అమరావతి నిర్మాణం ప్రారంభించారు. పోలవరం జెట్ స్పీడ్ తో 72 శాతం పూర్తి చేశారన్నారు. ఒకే రాజధాని - అభివృద్ధి వికేంద్రీకరణ అనే నినాదంతో అన్ని జిల్లాలను అభివృద్ధి చేసాం. విశాఖపట్నాన్ని ఐటీ హబ్ గా, రాయలసీమ ను ఎలక్ట్రానిక్స్,

ఆటోమొబైల్ హబ్ గా, గోదావరి జిల్లాలను ఆక్వా హబ్ గా... ఇలా ప్రతి జిల్లా కు ఒక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేసాం. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు. కియా, ఫ్యాక్స్ కాన్, టిసిఎల్, హెచ్ సి ఎల్, హీరో, అశోక్ లేల్యాండ్ లాంటి ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చి ంది మన బ్రాండ్ సిబిఎన్. ఆయన ప్రతి రోజు మీ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని .. మీ పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే మీ కుటుంబం



పరిస్థితులు మారతాయని బలంగా నమ్ముతారన్నారు. నంద్యాల విషయాని కొస్తే నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి ఎటువంటి అభివృద్ధి చేయ లేదని తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుంటూ శిలాఫలకాలు కట్టుకుంటూ ఓపెన్ చేసుకుం టున్నార న్నాడు . పెద్ద కొట్టాల అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని అప్పుడు వేసిన రోడ్లు ఇంతవరకు ఉన్నాయన్నారు. అయ్యలూరు మెట్ట దగ్గర నుంచి లింక్ రోడ్డు సర్వీస్ను ఏర్పాటు చేసి మహానందికి పోయే భక్తులకు రోడ్డు వేపించిన ఘనత తెలుగుదేశం పార్టీకి చెందుతున్నాను. మీరందరూ కలిసి మళ్లీ ఒకసారి నన్ను ఆశీర్వదిస్తే ఖచ్చితంగా పెద్ద కొట్టాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి వేపించి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సుధాకర్ , రవి మరియు టిడిపి జనసేన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

-5,511 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్న ఉద్యోగులు (32.5 శాతం).
- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 06:జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు నంద్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె. శ్రీనివాసులు వెల్లడించారు.సోమవారం రాత్రి 7 గంటల వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ లో అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు, శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న పిఓలు, ఏపీవోలు, ఓపివోలు మొత్తం 5,511 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నట్లు (32.5 శాతం) కలెక్టర్ తెలిపారు.
ఇతర జిల్లాలో ఓటు హక్కు కలిగి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బందికి ఈ నెల 8వ తేదీన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల పోలింగ్ విధులలో పాల్గొంటున్న ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితర దరఖాస్తు చేసుకున్న వారందరు ఎక్కడైతే శిక్షణ పొందుతున్నారో ఆయా ప్రాంతాలలోనే 7,8 తేదీలలో కూడ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసర సర్వీసులు, ఇతర విభాగాలకు సంబంధించిన సిబ్బంది అందరూ ఆయా నియోజకవర్గాల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం ఫార్మ్ 12డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని వైపిపీఎం హై స్కూల్, జూనియర్ కాలేజ్, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం గిరినాథ్ సెంటర్ లోని బాలికల గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో జరుగుతున్న ఓటింగ్ సరళిని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.నంద్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిమిత్తం చేసిన ఏర్పాట్లు, పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారికి వివరించారు. ఫెసిలిటేషన్ కేంద్రంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఓటింగ్ లో పాల్గొనే ఉద్యోగులకు, సిబ్బందికి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఓటింగ్ చేసేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఎన్నికల డ్రామాలొద్దు రైతుబంధు వేయండి

హైదరాబాద్ : అకాల వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతలుకు నష్టపరిహారం తోపాటు రైతు బంధు డబ్బులు వెంటనే వేయాలని సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రా వును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాక ర్‌రావ డిమాండ్ చేశారు .సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం గుడికుంట తండా, హరిజన కాలనీల్లో పంట నష్టపోయిన మామిడి పంటలు సందర్శించారు.పిడుగు పాటుకు గురై అరూరి రమేశ్‌కు చెందిన 10గొర్రెలు మృతి చెందడడంతో పరిశీలించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ.. రైతులపై ప్రేమ ఉంటే తక్షణమే తుమ్మల నాగేశ్వర్‌రావు రైతుబంధు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. రైతాంగానికి పంట నష్ట పరిహారం, రైతుబంధు డబ్బులు వేస్తే బీఆర్‌ఎస్ పక్షాన అడ్డుకోమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలని సూచించారు.సీఎం రేవంత్‌రెడ్డివి ఓట్ల రాజకీయాలు తప్పా రైతులపై ప్రేమ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు ఆగమయ్యారని ఆరోపించారు. సాగు నీరు లేక పంటలు ఎండిపోయాయని ధ్వజమెత్తారు. అకాల వర్షంతో రైతులు పంటలు నష్టపోయారని చెప్పారు. అకాల వర్షానికి దెబ్బతిన్న వరి మామిడి పంటలకు ఎకరానికి రూ.15వేల ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నంద్యాలలో టిడిపి విజయం తథ్యం

-సుగాలమెట్ట , చాబోలు గ్రామాలలో పర్యటించిన ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే 06:
2019 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ మాయలో పడి ప్రజలు మోసపోయారని, మూడు రాజధానులు అని అమరావతి ని చంపేసారు. జగన్ పాలనలో మొదటి బాధితులు యువతే. ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను బెదిరించి తరిమేశారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.
నంద్యాల మండలం సుగాలి మిట్ట టిడిపి నాయకులు రమేష్ నాయక్ , కార్తీక్ నాయక్ , విజయ్ నాయక్ , జనార్దన్ రెడ్డి , సుధాకర్ రెడ్డి , బాలాజీ నాయక్ , మోహన్ నాయక్ మరియు చాబోలు గ్రామ టిడిపి నాయకులు ఇలియాస్ , ధనుంజయ , గుర్రప్ప , నాయుడు, భోగేశ్వర్ రెడ్డి , రామచంద్రుడు మరియు టిడిపి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు మాట తప్పను ... మడమ తిప్పను అన్నాడు. ఇప్పుడు మోసానికి ప్యాంటు , షర్ట్ వేస్తే అచ్చం జగన్ లా ఉంటుంది. ప్రజల్ని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజాగళం ఏర్పడింది. పొత్తు కోసం త్యాగం చేసి మొదటి అడుగు వేసింది మన పవర్ స్టార్ పవనన్న. ప్రశ్నించే గొంతుక పవనన్న... ప్రజల తరపున పోరాడేది పవన్ అన్న. రాష్ట్రాన్ని రాబోయేరోజుల్లో మీ సహకారంతో సంక్షేమం - అభివృద్ధిని జోడెద్దుల బండిలా ముందుకు తీసుకెళ్తామన్నారు . నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గ్రామాలు నేను మంత్రిగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అప్పుడు గ్రామాలకు మంచినీటి సౌకర్యం రోడ్లు కాలువలు అన్ని వేపించాను అన్నారు. కానీ ఈరోజు ఉన్న నాయకులు గ్రామాలను విస్మరించి గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కాబట్టి ప్రజలందరూ వీటన్నిటిని గమనించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మీకు అభివృద్ధి



జరిగింది కాబట్టి తెలుగుదేశానికి ఓటు వేయవలసిందిగా కోరుతున్నామన్నారు.నన్ను గెలిపించిన వెంటనే సుగాలి మెట్ట మరియు చాబోలు గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి వాటికి కావలసిన సౌకర్యాలు మంచినీటి సౌకర్యం , రోడ్డు సౌకర్యం , డ్రైనేజీ సౌకర్యాలు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు . అలాగే మే 13 వ తేదీ జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓటు వేసి వేపించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్రలు ఎన్ని చేసినా రాష్ట్రంలో జగనన్ననే సీఎం -శిల్పా రవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ మే06:
కూటమి పార్టీలు ముక్కుమ్మడిగా కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాలకు లోను చేసిన రాష్ట్రంలో మరోసారి జగనన్న సీఎంగా అధికారాన్ని చేపడతాడని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం నంద్యాల మండలం కానాల గ్రామంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, జగదీశ్వరరెడ్డి ఆద్వర్యంలో శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, పోచ జనార్దన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చారు. గత 5 సంవత్సరాలలో నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. కరపత్రాలను ప్రజలకు అందజేసి ఈనెల 13వ తేది జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.
ఈ సందర్భంగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో సంక్షేమ పాలనను అడ్డుకోవడానికి ఎలాగైనా కుట్రలు పన్ని అధికారం చేజిక్కించుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు ఎన్ని చేసిన వైఎస్సార్సీపీ జెండా ఎగురూయడం ఖాయమని, జగనన్న సీఎంగా మరోసారి అధికారం చేపట్టడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని మంచి చేసిన



వైఎస్సార్సీపీ నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది ప్రజలను అసత్యప్రచారాలతో మోసపు వాగ్దానాలతో నమ్మించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. ంనంద్యాలలో కూటమి అభ్యర్థి సీనియర్ టీడీపీ నాయకుడు ఎన్ఎండీ ఫరూక్ నంద్యాలకు చేసిన మంచిని చెప్పాలని, గత 21 సంవత్సరాలలో ఎమ్మెల్యేగా, మంత్రిగా అధికారం చేసినా ఎటు వంటి అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. నంద్యాలలో ముస్లిం మైనార్టీ సామాజికి వర్గానికి ఎటువంటి పదవులు, అధికారాలను కల్పిం చలేదని, విస్మరించారని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట వేశారని, దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్సార్ నాలుగు శాతం రిజర్వేషన్లను అందించి ఉన్నత స్థాయికి వెళ్లేందుకు బాటలు వేశారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో మరింతగా మైనార్టీలకు అవకాశాలు కల్పించామని తెలిపారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని, రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మండల ఉపాధ్యక్షుడు రంగారావు, సర్పంచ్ బావమ్మ, ఫరూక్, ఖాసిం, అక్రమ్, సింగరయ్య, మరియదాసు, ఎంపీటీసీ 1మొహిదిన్ బి,నాగన్న, సుబ్బ నరసయ్య, మధుబాబు గౌడ్, ధనుంజయ రెడ్డి హుస్సేన్ వలి, ప్రసాద్, నాగేంద్ర, ఉదయ్ కుమార్ రెడ్డి, మరియు గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.